18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 1 సెప్టెంబర్ 2024 పేజీలు : 10

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పది



**– ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31)ః సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఉత్తమ సేవలు అందిం చినప్పుడే ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.

మిగతా 2లో

### కాంగ్రెస్ పాలనలో గురుకులాలాను

# నిర్వీర్యం చేస్తున్నారు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31) : మొన్న శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోని పాల్మాకుల్ గ్రామంలో వున్న కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల హాస్టల్‌లో విధ్యార్థులకు అక్కడ నిర్వా హాకులు సిబ్బంది పురుగుల అన్నం పెడుతున్నారని అడిగితె కంట్లో కారం కొడుతున్నారని 44వ నెంబరు జాతీయ రహదారిపై బైటాయించి దర్నా నిర్వహించారు.

మిగతా 2లో

- కేసీఆర్‌ఎర్ పాలనలో తెలంగాణ గురుకులాలంటే గొప్పగా వుండేవి
- విషాహారం తిని తెలంగాణ హాస్టళ్లలో ఐదు వందల మంది పిల్లలు మరణించారు
- పాల్మాకుల్ కేజీబీవీలో వెంటనే సిబ్బందిని తొలగించి పిల్లలో ఆత్మవిశ్వాసం నింపాలి
- ఈ విషయంపై ముఖ్యమంత్రి స్పందించి చర్యలు చేపట్టాలి హరీష్‌రావ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలో విద్యాశాఖ అధోగతి పాలౌతుంది

### గురుకులంలో వసతులు

# ఎలా ఉన్నాయి..?

★ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

★ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః హాస్టల్ లో వసతులు ఎలా ఉన్నాయి..? ఉపాధ్యాయులు బాగా చూసు కుంటున్నారా..?అంటూ శామిర్ పేట మండల కేంద్రంలో ని అమీనా ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ గౌతం ఆరాతీశారు.

మిగతా 3లో

### శిథిలావస్థలో హస్నాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల

## భయాందోళనలో విద్యార్థుల చదువులు





కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31): వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం లోని హస్నాబాద్ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల శిథిలా వస్థకు చేరడంతో విద్యా ర్థులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్థులు మల్లేశం, గోపాల్, నర్సింహగౌడ్, నాయికోటి రాజు, నర్సిములు, క్రిష్ణ, మహిమూద్, అబ్బు, ఆనంద్ తదితరులు వాపోయారు. 1918లో నిర్మించిన పాఠశాల శిథిలావస్థకు చేరడంతో తరగతి గదుల్లో వర్షపు నీరు రావడంతో విద్యార్థులు పాఠశాలకు రాలేని దుస్థితి నెలకొందని వాపోయారు. వర్షాకాలంలో పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుందని, పాఠశాల తరగతి గదులకు విద్యుత్ షాక్ తగలడంతో ప్రమాదం పొంచి ఉందన్నారు.

మిగతా 3లో

### ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు

# జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుంది...



- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- డిపిఆర్ఓ చెన్నమ్మ ఆధ్వర్యంలో కార్యాలయ పబ్లిసిటీ
- అసిస్టెంట్ కే. జ్ఞానేశ్వర్‌కు ఘనంగా పదవి విరమణ వీడ్కోలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు 31):ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అదేవిధంగా కాన్ఫరెన్స్ హాలులో ఉద్యోగ పదవీ విరమణ పొందిన జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం పబ్లిసిటీ అసిస్టెంట్ కే. జ్ఞానేశ్వర్ కు జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మిగతా 3లో

### కాంగ్రెస్ పాలనలో గురుకులాలాను

# నిర్వీర్యం చేస్తున్నారు





**మొదటిపేజీ తరువాయి...** ముఖ్యమంత్రి రావాలి వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసి జిల్లా విధ్యాధికారి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి విధ్యార్థులకు సర్ధిచెప్పి దర్నా విరమింప చేశారు. ఈ నేపథ్యంలో శనివారం మాజీ మంత్రులు హరీష్ రావ్, సబితాఇంద్రారెడ్డిలు పాల్మాకుల్ కస్తూర్బా గాంధీ బాలిక హాస్టల్‌ని సందర్శించారు. విధ్యార్థులను పరామర్శించి అక్కడున్న ఎంజరిగిందని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో వంటలను దగ్గరుండి పరిశీలించారు. ఇక్కడున్న సిబ్బందిని వెంటనే తీసివేయాలని లేదంటే మాతో నానా చాకిరి చేయిస్తున్నారు కులంపేరుతో దూశిస్తున్నారని విధ్యార్థులు వారితో కన్నీటి పరియంతమై మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావ్ మాట్లాడుతు... మీకు ఎలాంటి ఇబ్బంది వున్న మేము మీకు అండగావుంటామని విధ్యార్థులను ఓదార్చారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకుని సబితక్క నేను ఇక్కడికి వచ్చాము ఇక్కడ విధ్యార్థుల పరిస్థితి దారుణంగా వున్నది పిల్లలు కన్నీటి పర్యంతమయి భయబ్రాంతులకు గురూతున్నారు. పురుగులన్నం నీళ చారు పెడుతున్నారు ఇదేంటని అడిగితే కొడుతున్నారు కళ్లలో కారం పోస్తున్నారని పిల్లలు ఏడుస్తు చెపుతున్నారన్నారు. గైడ్లు పెట్టుకుని పరీక్షలు రాయమంటున్నారు అటు విధ్యలేదు ఇటు భోనం కూడా సరిగ్గా లేదన్నారు ఇక విధ్యార్థులు ఎలా చదువుక్టురన్నారు. పుస్తకాలు బట్టలు కూడా అరకొరగానే పంపిణి చేశారని పిల్లలంటున్నారు. గతంలో కేసీఆర్ పాలనలో సన్న బాయ్యం కోడిగ్రుడ్డు ప్రతీ రోజు పెట్టెదన్నారు. ఇప్పుడు నెలకు రెండు సార్లు కూడా పెట్టడంలేదన్నారు. కాంగ్రెస్ ప్రభూత్వం పరిపాలనలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకుల పాఠశాలలను పూర్తిగా నర్వీర్యం చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో దాదాపు ఐదువందలకుపైగా పిల్లలు హాస్టలలో ఆహారం తిని హాస్పత్రుల పాలయ్యారన్నారు. పాములు కాటులో పిల్లలు చనిపోతున్నారు ఎలుకలు కోరికి రోగాల పాలౌతున్నారు. కేసీఆర్ హయాంలో దేశంలోనే తెలంగాణ గురుకులాలంటే గొప్పగా చెపుకునేవారు. నేడు పిల్లల తల్లిదండ్రులు కులం పేరుతో దూశిస్తు కించపర్చే విదంగా మాట్లాడుతున్నారని మాకు చెపుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభూత్వానికి తెలిపేది ఎంటంటే ఇక్కడున్న సిబ్బందిని వెంటనే మార్చి పిల్లలో ఆత్మ విశ్వాసాన్ని నింపాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి విధ్యాశాఖ మంత్రిగా వుంటే ఎమనుకుంటారు అన్ని సౌకర్యాలు బాగుంటాయని కానీ ఇప్పటివరకు మెస్సు బిల్లులు రావడంలేదని విధ్యార్థులు అంటున్నారని హరీష్‌రావ్ తెలిపారు. తెలంగాణ విధ్యా శాఖను గాలికి ఒదిలేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పత్రిపక్షాల మీద దుమ్మెకుండా విధ్యార్థులకు సరియైన న్యాయం చేయ్యాలన్నారు. కార్యక్రమంలో సబితారెడ్డి మాట్లాడుతు... నేను ఎప్పుడు మీకు అందుబాటులో వుంటాను ఎసమస్యవున్న తాతో పంచుకోమని విధ్యార్థులకు ధైర్యం నింపారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించాలి ఇక్కడున్న సిబ్బందిని వెంటనే తొలగించి విధ్యార్థులకు ధైర్యం చెప్పాన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి కార్తీక్ రెడ్డి, శంషాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్, పీఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పది



**మొదటిపేజీ తరువాయి...** చేవెళ్ల పట్టణ కేంద్రంలో వీరయ్య ఫంక్షన్‌హాల్‌లో శనివారం చేవెళ్ల ప్రాథమిక(బా లుర) పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత మహమ్మద్ ఖాజాపాషా ఉద్యోగ పదవీ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఖాజాపాషాను సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని అన్నారు. సామాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని గురువులను గౌరవించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన వారికి పదవీ విరమణ తప్పదన్నారు. విద్యార్థులకు విద్యబోధన చేస్తూ వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషా ఎంతో కృషి చేశారని, వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఖాజాపాషా మాట్లాడుతూ.... సమాజంలో ఉపాధ్యాయునిగా సేవలందించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు నాకు ఎంతో సహకారం అందించారన్నారు. ఇన్నేళ్లు ఉపాధ్యాయునిగా సేవలందించి పదవీ విరమణ పొందడం బాధాకరంగా ఉందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సర్వసాధారణమన్నారు. విద్యార్థులతో, ఉపాధ్యాయులతో ఇన్నేళ్లు పనిచేశానని, మిగితా జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతానని తెలిపారు. ఖాజాపాషా పదవీ విరమణ సందర్భంగా మండలంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పోచయ్య, మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బందారు ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి ద్వారా రూ.206.39 కోట్ల రుణమాఫీ

**– డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి**

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని డిసిసి బ్యాంకుల ద్వారా ఇప్పటివరకు 34731 మంది రైతులకు 206.39 కోట్ల నిధులతో రెండు లక్షల రూపాయలలోపు పంట రుణాలు మాఫీ చేసినట్లు డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.రుణమాఫీ కానీ రైతులెవ్వరు అధైర్య పడోద్దని, రేషన్‌కార్డులు లేకపోవడంతో పాటు ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులలో తప్పుల కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ కాలేదని గుర్తించిన ప్రభుత్వం వ్యవసాయ అధికారుల ద్వారా స్పెషల్ డ్రైవ్ తో కుటుంబనిర్ధారణ చేపట్టి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు డిసిసిబి చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం తొలిసారిగా ఆమనగల్లు సింగిల్‌విండోకు విచ్చేసిన చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిని శనివారం సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, సహకార బ్యాంకు మేనేజర్ గోపాల్, సిబ్బందితో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని డిసిసిబి బ్యాంకుల ద్వారా ఇప్పటివరకు విద్యార్థుల పైచదువుల కోసం విద్యా రుణాలకు సంబంధించి 14కోట్ల 49 లక్షల రూపాయల రుణాలు అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రూరల్ హౌసింగ్ రుణాలను 21.01 కోట్ల నిధులను గృహ అవసరాల నిమిత్తం అందించడం జరిగిందని చైర్మన్ వివరించారు. డిసిసి బ్యాంకు ద్వారా ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి సింగిల్‌విండో సొసైటీల 927 మంది రైతులకు 5కోట్ల50 లక్షల రూపాయల నిధులు రుణమాఫీ కావాల్సి ఉండగా 447 మంది రైతులకు 2కోట్ల33లక్షల నిధులు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. మిగతా రైతులకు కూడ త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని, రైతులెవరు ఆందోళన చెందవద్దని డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. డిసిసి బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక పంట రుణాలు, రూరల్ ఏరియాలో వ్యవసాయ రైతులకు సంబంధించి ఇంటి నిర్మాణానికి గాను 10లక్షల రూపాయల నిధులు హౌసింగ్ లోన్ ఇవ్వడం జరుగు తుం దన్నారు. విద్యకు సంబంధించి వ్యవసాయదారులైన కుటుంబంలోని విద్యార్థులకు 35 లక్షల రూపాయల వరకు డిసిసిబి ద్వారా విద్యా రుణం అందజేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.ఈ అవకాశాలను సద్వినీయోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు. అదేవిధంగా డైరీ, మత్స్యకార తదితర యూనిట్లకు సంబంధించి డిసిసిబి ద్వారా రుణాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు డిసిసి బ్యాంకు ద్వారా బంగారంపై 17 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. డిసిసిబి బ్యాంకు సిబ్బంది డిపాజిట్లను, ఖాతాదారుల సంఖ్యను పెంచి బ్యాంకు అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా సంగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌కు సూచించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని ఇందులో డిసిసిబి ముందంజలో ఉందని చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు డిసిసిబి బ్యాంకు మేనేజర్ గోపాల్, ఫీల్డ్ సూపర్వైజర్ ఏ.పీ రాజు, బ్యాంకు సిబ్బంది ఉన్నారు.



## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31): ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులపై అధికారులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పీఎంజీఎస్‌వై ద్వారా 250మందికిపైగా జనాభా ఉన్న అన్ని నివాసాలను, తండాలను బీటీరోడ్డుతో అనుసంధానం చేయడంకోసం ప్రతిపాధనలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఆయా మండలాలకు చెందిన ముఖ్యనాయకులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక నేతలు అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతిపాధనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు, ఫరూఖ్‌నగర్ పంచాయతీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీయర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీయర్లు, పాల్గొన్నారు.

## రుణమాఫీ వర్తించని రైతులంతా కుటుంబ నిర్ధారణ చేసుకోవాలి : ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 31): ఆధార్‌కార్డులు, రేషన్ కార్డుల్లో తప్పిదాలతో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 2లక్షల రూపాయల లోపు పంట రుణాల మాఫీ వర్తించని రైతులు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను సద్వినీయోగం చేసుకోవాలని ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి పి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. రుణమాఫీ వర్తించని రైతులు తమ కుటుంబసభ్యుల వివరాలను స్థానిక వ్యవసాయశాఖ అధికారులకు అందజేసి లబ్ధిపొందాలని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీకై వ్యవసాయశాఖ చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం ఆమనగల్లు మండలం మంగళపల్లి, చింతలపల్లి గ్రామాలలో రుణమాఫీ వర్తించని రైతుల కుటుంబ వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ పర్యవేక్షించి మాట్లాడుతూ రుణమాఫీ వర్తించని రైతులు తమ కుటుంబసభ్యులతో సంబంధిత ధృవపత్రాలు అందజేసి ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో ఫోటోలు పొందుపర్చేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 2న కోనాపూర్, సీతారాంనగర్ తాండలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు ప్రభావతి, నిఖిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాల పేద ప్రజలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది

● ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● శాసన సభ్యులు మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 31)ః ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ ఎన్నో రకాలు పథకాలను అమలు చేస్తున్నట్లు తాండూరు ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు ఆయన దాదాపుగా 39మందికి పదహారు లక్ష ల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స లు చేసుకుంటున్న వారికి ఈ సీఎంఆర్ఎఫ్ నిదులు ఎంతగానో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి బాధిత కుటుంబాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన అన్నారు. పూర్తి వివరాలు క్యాంప్ కార్యాలయంలో ఉన్నా సిబ్బందిని సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలి అని ఆయన చెప్పారు. పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అని ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న, మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి,



చెక్ లు పంపిణీ చెస్తున్న ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి

యాలల సొసైటి చైర్మన్లు సురేందర్ రెడ్డి, ఎల్మా కన్యా సొసైటి చైర్మన్లు రవి గౌడ్, కాంగ్రెస పార్టీ నేతలు ధరసింగ్, శ్రీదర్ పలువురు కౌన్సిలర్స్,తదితరులు ఉన్నారు.

## రుణ మాఫీలో రేషన్ కార్డు లేని కుటుంబాలు కుటుంబ సభ్యుల నిర్ధారణ



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః
రుణ మాఫీలో రేషన్ కార్డు లేని కుటుంబాలు కుటుంబ సభ్యుల నిర్ధారణ తప్పనిసరి చేయించుకోవాలని దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావ్ మాట్లాడుతూ దోమ మండల మోత్కూర్ క్లస్టర్ పరిధిలోని ఖమ్మం నాచారం, దోర్నాల్ పల్లి, గ్రామాలలో విస్తరణ అధికరులు చెన్నయ్య,రజిత, బాబ్య నాయక్ తో కలిసి కుటుంబ సభ్యుల నిర్ధారణ నిర్వహించారు.గ్రామాలలో ఇంటర్ నెట్ సరిగా లేని కారణంగా కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ జాప్యం జరుగుతుందని,మొత్తం అరవై ఐదు కుటుంబాల వివరాలు నమోదు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### శిథిలావస్థలో హస్నాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల

## భయాందోళనలో విద్యార్థుల చదువులు




*మొదటిపేజీ తరువాయి...* 6 నుంచి 10వ తరగతి వరకు గల పాఠశాలలో 250 మంది విద్యార్థులు ఉండగా ఏ ఒక్క గదిలో కూర్చోలేని దుస్థితి ఉందన్నారు. పాఠశాల తరగతి గదులకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో పందులు, కుక్కలకు ఆవాస కేంద్రంగా మారిందన్నారు. ఇప్పటికైనా నూతన భవనం నిర్మించేంత వరకు శిథిలావస్థకు చేరిన పాఠశాలకు మరమ్మతులు చేయించాలని కోరారు.

**గత పాలకుల నిర్లక్ష్యంతో... భీములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు**



గత పాలకుల నిర్లక్ష్యంతో పాఠశాల శిథిలావస్థలోనే ఉండిపోయింది. గతంలో శిథిలావస్థకు చేరిన పాఠశాలను పాలకులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు భయం భయంగా విద్యాభ్యాసం కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. తేలిక పాటి వర్షానికే వర్షపు నీరు తరగతి గదుల్లోకి చేరి విద్యార్థుల పుస్తకాలు తడిసిపోతున్నాయి. పాఠశాలలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమాదం జరగకముందే ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న భవనానికి మరమ్మతులు చేయించి, వచ్చే విద్యాసంవత్సరం నాటికి నూతన భవనాన్ని నిర్మించాలి. ఇటీవలే కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం శిథిలావస్థకు చేరిన పాఠశాలకు మరమ్మతులు చేయించి వచ్చే విద్యాసంవత్సరం నాటికి నూతన భవనాన్ని నిర్మించాలి.

### ఎమ్మెల్యే చేతుల మీదుగా

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

● పెద్దేముల్ మండలంలొ ఏడుగురు వ్యక్తులకు గాను రూ.203500 లబ్ది ● ప్రజల ఆరోగ్యమే తమ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఆగస్టు31)ఃపెద్దేముల్ మండలంలో ఏడుగురు లబ్ది దారులకు గాను ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 203500 రూపాయలు లబ్ది జరిగింది.ఈ ఏడుగురు లబ్ది దారుల్లో..అలీషా బేగం (గాజీపూర్ )..పార్వతమ్మ, మరియు రంగప్ప (బుద్దారం )శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి (పెద్దేముల్ )షేక్ రషీద్ (గొట్లపల్లి).. సీతా భాయ్ (మదనంతపూర్ )ఉన్నారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రజల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలొ పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ దారాసింగ్, పార్టీ ప్రసిడెంట్ గోపాల్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పర మల్లేశం, ఎన్. ఎల్లారెడ్డి, ఆనంద చారీ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

● అలుగుపారుతున్న ప్రాజెక్టులు

● చెరువుల్లోకి వచ్చి చేరుతున్న వరదనీరు

● అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు



తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (ఆగస్టు 31)ః ముసురుతో మొదలైన వాన రెండు రోజులుగా తెరిపినివ్వడం లేదు. తాండూరు తాండూర్ మండలంలో శనివారం ఉదయం 4 గంటల నుండి (రాత్రి )నుండి మోస్తరు నుంచి భారీ వర్షం కురవ డంతో బెల్కా టూర్ వాగు, పొంగి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కరణ్ కోటి చంద్రవంజ చిట్టి ఘనపూర్, ఓగిపూర్ ప్రజలకు తాండూర్‌కు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగ్నా, నదుల్లో జలసవ్వడి కనిపించింది. వాగులు, చెక్‌డ్యాంలు, చెరువులు, కుంటలు నీళ్లతో పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాల పంటపొలాల్లోకి వరదనీళ్లు చేరడంతో పంటలు మునిగి పోయాయి. సంగం కలాన్, మల్కాపూర్ గ్రామాల ప్రజలు జాగ్రత్తలు నటించాలని వాగులు పొంగుతున్న సమయాల్లో దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచనలు చేశారు మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలుపడంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికా రులు, ప్రజా ప్రతినిధులు సూచించారు.

### గురుకులంలో వసతులు

# ఎలా ఉన్నాయి..?



విద్యార్థి బుక్స్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

*మొదటిపేజీ తరువాయి...* శనివారం శామీర్ పేట్‌లోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర) ను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... స్కూలులో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని స్కూలు నిర్వహాకులను అడిగి తెలుసుకున్నారు. స్కూలులో అవసరమైన లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, టాయిలెట్ల కు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని, భోజన శాలకు వెళ్లే దారిని మొరం తో నింపాలని నిర్వహాకులకు కలెక్టరు సూచించారు. వీటికి అయ్యే ఖర్చులను యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో 4,5 నెలల్లో కొంచెం కొంచెంగా మినహాయించాలని నిర్వాహాకులకు తెలిపారు. స్కూలులోని వంట శాలను, స్టోరురూంను కలియ తిరిగి పరిశీలించారు. స్టోరురూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని కలెక్టరు స్టోర్ ఇంఛార్జిని ఆదేశించారు. తరగతి గదులను కలెక్టరు పరిశీలించి విద్యార్థులను వసతుల గూర్చి అడిగి ఆరా తీశారు. రెసిడెన్షియల్ స్కూలుకు వెళ్లే రహదారి చాలా గుంతలతో ఉన్నదని, దానికి కావలసిన మరమ్మత్తులను చేపట్టాలని ఎంపిడిఓ ను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా విద్యార్థులు కలెక్టరుకు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ తనిఖీలో ఎంపిడిఓ మమతా బాయి,రెసిడెన్షియల్ స్కూలు నిర్వహాకులు, టీచర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు

## జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుంది

*మొదటిపేజీ తరువాయి...*
పదవీ విరమణ సందర్భంగా కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు అధికారుల మన్ననలు పొందడమే కాకుండా వ్యక్తిగత సంతృప్తిని కలగజేస్తుందని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా సహ ఉద్యోగులతో పనిచేసే క్రమంలో బాధను కలిగించడం సహజమని ఆయన అన్నారు. 30 సంవత్సరాలుగా పబ్లిసిటీ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహించిన జ్ఞానేశ్వర్ ను తమ అభీష్టం మేరకు ఫోటోగ్రఫీలో తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని అదేవిధంగా తన జీవితంలో కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని ఆయన అభిలషించారు.ఈ సందర్భంగా డిపిఆర్ఓ చెన్నమ్మ మాట్లాడుతూ.....పబ్లిసిటి అసిస్టెంట్ జ్ఞానేశ్వర్ పదవి విరమణ పొందడం చాలా బాధకరమని,ఆయన చాలా మంచి వ్యక్తి అని కొనియడారు.జ్ఞానేశ్వర్ తన మిగతా జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడ పాలని ఆమె కోరారు.ముందుగా పదవి విరమణ పొందిన మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తన చాంబర్లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులతో ఉన్న అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ను అధికారులు, పాత్రికేయులు, సహచరులు ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. పదవి విరమణ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారుల గేయాలు ఆహుతులను ఏంతగానో ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ,డివైఎస్ఓ హనుమంతరావు, డిఎస్సీడిఓ మల్లేశం, మెప్మా పిడి రవికుమార్,ఎపిఆర్ఓ ప్రభాకర్,మాజీ డిపిఆర్ఓ నర్సింలు, సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సతీష్,శ్రీనివాస్, నాగలక్ష్మీ, దస్తమ్మ,ఉదయ్,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరద పాశం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ఃవర్షాలు సమృద్ధిగా కురవాలని కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలపూర్ పాండవుల గుట్టపై కొలువుతిరిన మల్లన్నకు గ్రామస్తులు వరద పాశం పోశారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తూ పంటలు బాగా పండేలా చూడాలని దేవుని వేడుకుంటూ వరద పాశం పోశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివకుమార్, రాంచంద్రయ్య, నర్సింలు, రాములు, శరత్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందన ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకు పునరంకితం కావాలి

★కొల్కులపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ రికార్డ్ అసిస్టెంట్ పదవీ విరమణ కార్యక్రమంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ , మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు. ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల పాఠశాలల్లో పనిచేసి 2009వ సంవత్సరం నుండి నేటివరకు కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గానే కాకుండ పాఠశాల అభివృద్ధికి రమణమ్మ అందించిన సేవలు మరువలేనివన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల రికార్డ్ అసిస్టెంట్ చల్లా రమణమ్మ పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌నారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న చల్లా రమణమ్మను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బికెఆర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా విద్యాభివృద్ధికి కృషిచేసిన రమణమ్మ తన శేషజీవితాన్ని ప్రజాసేవకు పునరంకితం చేయాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న రమణమ్మ మాట్లాడుతూ గడిచిన 15 సంవత్సరాలుగా కొల్కులపల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌లో పనిచేసి ఇక్కడి నుండి రిటైర్ కావడం ఆనందంగా వుందని తెలిపారు. విద్యాభివృద్ధిలో తనకు భాగస్వామ్యం కల్పించిన కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, అధికారులు, ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు బాల్ నారాయణ గౌడ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, శేఖర్, సువర్ణలక్ష్మి, జయప్రద, ప్రభాకర్ రెడ్డి, శోభన్‌బాబు, లక్ష్మణ్, సిఆర్‌పి జలేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రైతులందరికీ ఋణ మాఫీ జరుగుతంది

## పీఏసీఎస్ చైర్మన్ దవనాకర్ గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31) : శంషాబాద్ మండల పరిధిలోని చిన్నగోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం పరిధిలో 373 మంది రైతులు వ్యవసాయ ఋణాలు తీసుకున్నారు అందులో 171 మందికి ఋష మాఫీ జరిగింది 202 మంది రైతులకు మాఫీ జరుగలేదు ఋణ మాఫీ కాని రైతులందరికీ కుటుంభ నిర్ధారణ, తదితర సాంకేతిక కారణాలున్న అన్నిటినీ సరిచేసేందుకు సంబందిత అధికారులకు తెలియ చేశాము బ్యాంకు అధికారుల వద్ద దాదాపు 55 మంది రైతులకు తీసుకున్నాం మిగతా రైతులందరికి కూడా త్వరలో నిర్ధారణ పూర్తిచేయాలని అధికారులకు తెలియ చేశాము అందరి రైతులకు ఋణమాఫీ అవుతందని చిన్నగోల్కొండ పీఏసీఎస్ చైర్మన్ బొమ్మ డౌనాకర్ గౌడ్ తెలిపారు.

# దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక బిజెపి మెంబర్‌షిప్ డ్రైవ్

- బడంగ్‌పేట్‌లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు
- 11 కోట్ల సభ్యత్వంతో భారతీయ జనతా పార్టీ
- బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 31): బడంగ్పేట్ లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 2024 కార్యశాల సన్నాహక సమావేశం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నాదర్గుల్ తోట జంగారెడ్డి గార్డెన్ లో నడికూడ యాదగిరి నేతృతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా ఇన్చార్జి రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. సమావేశం కార్యక్రమాన్ని ఉద్దేశించి అందేల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... గడిచిన ఆరు సంవత్సరాలలో పార్టీ ఎంతో పురోగతి సాధించిందని 2018 ఎన్నికల్లో కేవలం 7,500 ఓట్లు సంపాదించిన భారతీయ జనతా పార్టీ ప్రస్తుతం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 41,500 ఓట్లు సాధించి తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందని అన్నారు. ఇదే వరవడిని కొనసాగిస్తూ వేలాదిగా సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ... 11 కోట్ల సభ్యత్వాలతో భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా ఆయుర్వేదించిందని ఈసారి ఆ సంఖ్యను మరింతగా పెంచి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పార్టీని తిరుగులేని శక్తిగా చేసేందుకు దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అన్ని ప్రాంతాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూసే విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కాని మీరు నడికుడి యాదగిరి ఫ్లోర్ లీడర్ శ్రీధర్ రెడ్డి నిమ్మల శ్రీకాంత్ గౌడ్ కర్రె మల్లేష్ యాదవ్ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి గూడెం ఇంద్రసేన గుండె నాగార్జున లాలా సందీప్ మోతిలాల్ నాయక్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి జెక్కిడి మధుసూదన్ రెడ్డి జంగారెడ్డి, రేసు నరసింహారెడ్డి, లక్ష్మణ్ జూరాల ప్రభాకర్ రామకృష్ణారెడ్డి, పెరమోని నరేష్ చిత్రం శ్రీను పుల్లారెడ్డి తదితరులు సభ్యత్వ నమోదని పొందాలని అన్నారు.

# గ్రామాభివృద్ధికి నిధుల కోసం కృషి చేయండి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 31): గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు వచ్చే విధంగా కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి, అప్జల్ బేగ్‌లు కోరారు. శనివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లకు నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం దృషికి తీసుకెళ్లాలని కోరినట్లు వారు తెలిపారు. సోలిపేట రంగారెడ్డి బావి నుండి మద్దెలకుంట తండ వరకు బీటీ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రభుత్వం, ఇంచార్జీ మంత్రి దృషి తీసికెళ్ళి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, నాయకులు వరికుప్పల బాబు, అంకగళ్ళ దర్శన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాఫీ కానీ రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ

★పర్యవేక్షించిన జిల్లా వ్యవసాయ అధికారి నర్సింగ్ రావు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 31): ఋణమాఫీ విర్తంచని రైతు కుటుంబాల నిర్ధారణ ప్రక్రియ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతంది. శనివారం కందుకూరు మండలం పులిమామిడి క్లస్టర్ రైతు వేధికలో నిర్వహిస్తున్న ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి నర్సింగ్ రావు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాని రైతుల ఆందోళన చెందవద్దని కుటుంబ నిర్ధారణ గురించి కొత్త యాప్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తామని తెలిపారు.
మండల వ్యవసాయ అధికారి కృష్ణమోహన్, ఏఈవో శ్రీహరి, పీఏసీఎస్ డైరెక్టర్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి, రైతులు రాజిరెడ్డి, రామ్‌రెడ్డి, మల్లప్ప, మంగ్యానాయక్, పెంటయ్య, శ్రీలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి

–చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

–తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 31)ః విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో శనివారం శ్రీచైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్‌లు మాట్లాడుతూ....విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. పట్టుదల, ఏకాగ్రతతో చదివితేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాలను, వారి కలలను దృష్టిలో ఉంచుకుని లక్ష్యంతో చదివితే సమాజంలో మంచి పేరుని తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు, సెల్‌ఫోన్ల, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐ రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్‌ముదిరాజ్, రఘుపతిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# పర్యావరణ పరిరక్షణపై రెడ్డి ఉమెన్స్ కళాశాల విద్యార్థినులకు అవగాహన



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని ఎన్వీరాన్‌మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో శనివారం పర్యావరణ పరిరక్షణపై హైద్రాబాద్ రాజాబహదూర్ వెంకటరమణరెడ్డి ఉమెన్స్ కళాశాల విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకురాలు కార్పోలు లీలాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి రెడ్డి కళాశాల విద్యార్థినీలు, ఫ్యాకల్టీలు హాజరయ్యారు. ఈసందర్భంగా స్థానిక ఎర్త్ సెంటర్లో పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర అభివృద్ధి, పర్యావరణ అనుకూల జీవనవిధానంపై గ్రీన్ రెవల్యూషనరీ సంస్థ అధ్యక్షురాలు లీలాలక్ష్మారెడ్డి క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా వేస్ట్ మేనేజ్మెంట్, స్వచ్చతపై జెఎస్ఆర్ అన్నమయ్య క్లుప్తంగా వివరించారు. అంతేగాకుండ ఔషధ మొక్కల గురించి సమగ్రంగా వివరించారు.అనంతరం విద్యార్థులందరికీ నేచర్ వాక్‌లో భాగంగా అడవిలోకి తీసుకువెల్లి అక్కడి పరిస్థితులను రజినీకాంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. బి. వి.ఆర్.ఆర్ హెచ్.ఓ.డి, ఫ్యాకల్టీ డాక్టర్ ఎ.రజిని, డాక్టర్ ఎ.కవిత, డాక్టర్ రావి కిరణ్, ,రిమా, విద్యార్థినీలు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల నూతన సి.ఐగా బాధ్యతలు చేపట్టిన జగదీష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): మాడ్గుల మండల పోలీస్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఐ. జగదీష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సి.ఐగా పనిచేసిన పి. నాగరాజుగౌడ్ హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో జగదీష్ ఎల్.బినగర్ ట్రాఫిక్ –1 పోలీస్‌స్టేషన్ నుండి బదిలీపై మాడ్గుల మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ మాట్లాడుతూ మండలంలో నేరాల అధుపు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ కె.నారాయణ రెడ్డి
- నవాబుపేట్ పిఎస్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేసిన ఎస్పీ



నావాబుపేట్ పిఎస్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

నవాబుపేట్,మేజర్‌న్యూస్(ఆగస్టు31)ః
బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన శనివారం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముందుగా నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ ఎస్పీకి పూల బొకేతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేష్ అని కితాబునిచ్చారు. ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. డ్యూటీ పరంగా, ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాల రికార్డులను తనిఖీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు.ముందుగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సీఐ నవీన్ కుమార్,ఎస్సై అరుణ్ కుమార్ ఎస్పీ నారాయణ రెడ్డికి పూల బొకే ఇచ్చి గౌరవ వందనంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,మోమిన్‌పేట్ సీఐ కే.నవీన్ కుమార్,నవాబ్ పేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్పీ నారాయణ రెడ్డికి బొకే అందజేస్తున్న ఎస్ఐ అరుణ్ కుమార్.

# పనులు పూర్తయినా.. బిల్లులు రాలే...

- అప్పులు తెచ్చి పనులు చేశాం
- వడ్డీ కట్టలేకపోతున్నాంః కాంట్రాక్టర్లు



ఊట్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కింద చేపట్టిన స్కూల్ బిల్డింగ్.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31)ః అప్పులు తెచ్చి పనులు చేసాం.. వడ్డీ కట్టలేక భారంగా మారుతుంది.. ఇస్తామని చెప్తేనే చేశాం... అధికారుల యొక్క ఆదేశాల మేరకు పనులు పూర్తి చేయాలని సూచించడంతో బిల్లులు కూడా త్వరగా చెల్లిస్తామని చెప్పడంతో కాంట్రాక్టర్లు ఈ పనుల కోసం అప్పులు తెచ్చి నిర్మాణాలు కొనసాగించామని, లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి నిర్మాణాలు చేపట్టి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఎటువంటి బిల్లులు చెల్లించకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని దోమ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లు లు చెల్లించకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని కావున ప్రభుత్వం స్పందించి తమకు బిల్లులు చెల్లించేలా చూడాలని పలువురు కాంట్రాక్టర్లు కోరుతున్నారు.



బుద్లాపూర్‌లో పూర్తయిన గ్రామ పంచాయతీ భవనం.



**రూ. 13 లక్షల పెట్టుకున్నాంః శ్రీనివాస్ కాంట్రాక్టర్ ఊటుపల్లి**

రూ. 20 లక్షల పని ఉండగా నేను ఇప్పటివరకు 13 లక్షల రూపాయలు ఖర్చు చేశాను. తెచ్చిన డబ్బులకు వడ్డీ కట్టలేకపోతున్నా.ఆర్థిక భారం మోయలేక పోతున్న .అప్పుల వాళ్ళు అడుగుతున్నారు.బిల్లులు త్వరగా చెల్లిస్తే బాగుంటుంది.

**గ్రామ పంచాయతీ భవనం బిల్లులు రాలేదుః తులసి రామ్**



బుద్లాపూర్.20లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ నిర్మాణం చేశా..అప్పుడేమో అధికారులు ఒత్తిడి చేశారు.పనులు పూర్తి చేసి జనవరి నెలలో ప్రారంభోత్సవం కూడా పూర్తయింది.కానీ ఇప్పటికీ బిల్లులు రాలేదు.వడ్డీల భారం అధికం అవుతుంది.బిల్లులు చెల్లిస్తే బాగుండు.

# బంట్వారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- ఎస్ఐ మైపాల్ రెడ్డి

బంట్వారం, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31)ః జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బంట్వారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహిపాల్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రవహించే వాగులు, చెరువులు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకూడదన్నారు. రహదారులపై ప్రవహించే నీటి ప్రవాహాన్ని ప్రయాణికులు దాటకూడదని, కరెంటు స్థంబాలు దగ్గరకు వెళ్ళకూడదని మరియు శిథిల వ్యవస్థలో వున్న ఇండ్లలో వుండకుండా సురక్షితమైన ప్రదేశాలలో వుండాలని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో అక్రమ రోడ్డు తొలగింపు



రోడ్డును తొలగించిన దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఆగస్టు31)ః
పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారు లోని దుగ్గాపూర్ గ్రామ మూల మలుపులో గల సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో అక్రమంగా రోడ్డు వేసిన సంగతి విధితమే... ఈ విషయమై పలుమార్లు సూర్య కథనాలు ప్రచురించడం జరిగింది. ఈ విషయమై తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి... పెద్దేముల్ తహశీల్దార్ కిషన్ పై ఆగ్రహం వ్యక్తం చేసి రోడ్డును తొలగించాలని ఆదేశించారు.దీంతో తహశీల్దార్ జే సి బి సహాయం తో శనివారం రోడ్డును తొలగించాడు. అయితే పక్కకు పంటపోలం ఉండడంతో మట్టిని మొత్తం తీయలేకపోయామని త్వరలో అదికూడా మొత్తం తొలగిస్తామని పెద్దేముల్ తహశీల్దార్ తెలిపాడు. ఈ విషయమై తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..... అక్రమంగా ప్రభుత్వ భూములనుగాని, చెరువులను గాని ఆక్రమిస్తే ఊరుకునేది లేదని, అయినా కూడా ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్టు తెలిస్తే వారు ఎంతటివారైనా ఏ పార్టీకి సంబందించిన వారైనా.వారిపై కఠిన చర్యలు ఉంటాయాని. ఒకవేళ స్వంత పార్టీ నేతలైతే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాము అని ఘాటుగా హెచ్చరించారు.

- ఎవరు తప్పుచేసిన సహించేది లేదన్న ఎమ్మెల్యే
- స్వంత పార్టీ నేతలైతే పార్టీ నుండి సస్పెండ్ చేస్తా
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

కళ్యాణలక్ష్మీ, షాది ముభారక్

# చెక్కుల పంపిణి

ముఖ్య అతిధిగా హజరైన ఎంపి ఈటెల రాజేందర్



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎంపి ఈటెల రాజేందర్.

కీసర,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపల్ పరిధిలో జరిగిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపణీ కార్యక్రమం విజయవంతమైంది. నాగారం స్టార్ ఫంక్షన్ హాలుల్లో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు విచ్చేశారు. లబ్దిదారులైన కళ్యాణ లక్ష్మి 74, షాది ముబారక్ 6 వారికి చెక్కులను అంద జేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, కీసర తహశీల్దార్ ఆశోక్ కుమార్, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# అనుమాన్నాస్పద స్థితిలో వ్యక్తి మృతి

- ఇది హత్యా లేక ప్రమాదమా...?
- పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు



అనుమానస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి

పెద్దేముల్,మేజర్‌న్యూస్ (ఆగస్టు31)ఃపెద్దేముల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రమాధావశత్తు ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... తేదీ 31.08.2024 నాడు రుద్రారం గ్రామానికి చెందినటువంటి బండమీది నాగమ్మ భర్త లక్ష్మన్న, వయస్సు:54 సంవత్సరాలు, ఇచ్చిన ఫిర్యాదును అనుసరించి ఆమెకు ముగ్గురు సంతానం వారిలో తన రెండవ సంతానమైనటువంటి బండమీది రమేష్ తండ్రి లక్ష్మన్న, వయస్సు: 27 సంవత్సరాలు, తను గత రెండు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్నాడు. అయితే తేదీ 30.08.2024 నాడు తన కులస్తుడు మరియు గ్రామస్తుడు అయిన ఎర్ర వెంకటప్ప తో కలిసి మధ్యాహ్నం ఒకటి గంటల సమయంలో చికిత్స గురించి పెద్దేముల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినారు. అయితే అదే రోజు సాయంత్రం సమయంలో వెంకటప్ప తిరిగి గ్రామానికి వచ్చినాడు అయితే నాగమ్మ తన కొడుకు రమేష్ ఎక్కడ అని వెంకటప్పను అడగగా రమేష్ బుద్ధారం గ్రామంలోని తన అక్క వద్దకు వెళ్తానని తనకు చెప్పినాడని ఆమెకు తెలిపాడు. అయితే ఈరోజు తేదీ 31.08.2024 నాడు ఉదయం అందాజ 08.00 గంటల సమయంలో ఫిర్యాది నాగమ్మకు తన గ్రామస్తుల ద్వారా తెలిసింది ఏమంటే తన కుమారుడు రమేష్ గోపాల్పూర్ గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన గల ధర్మి చెట్టు పక్కన ఉన్నటువంటి సుద్ధ గుంతలో చనిపోయి బోర్లా పడి ఉన్నాడని తెలిసింది. వెంటనే నాగమ్మ సంఘటన స్థలానికి వెళ్లి చూడగా రమేష్ చనిపోయి ఉన్నాడు. అతని ఒంటిమీద ఒక డ్రాయర్ ,తెల్లని బనియన్ ,అంగీ కలిగి ఉన్నాడు. అదే గ్రామంలో నిన్న భారీ దొంగతనం జరిగింది.ఈ దొంగతనం కేసులో బండమీది రమేష్ పేరు అనుమానితుల జాబితాలో ఉన్నదని,మరియు తన కొడుకు మృతి పై అనుమానం ఉందని నాగమ్మ ఫిర్యాదు ఇవ్వగా పెద్దేముల్ ఎస్సై గిరి కేసు నమోదు చేసుకొని పలు కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## సెప్టెంబర్ 28న జాతీయ మెగా లోక్ అదాలత్

★పోలీస్ కో–ఆర్డీనేషన్ సమావేశంలో ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి స్వరూప కాటం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): రాజీ మార్గతమే రాజమార్గమని ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి స్వరూప కాటం అన్నారు. వివిధ కేసులతో కోర్టును ఆశ్రయించిన వారు సెప్టెంబర్ 28న నిర్వహించే జాతీయ మెగాలోక్ అదాలత్‌ను సద్వినీయోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు శనివారం ఆమనగల్లు పట్టణ ంలోని కోర్టు హాల్‌లో ఏర్పాటుచేసిన పోలీస్ కో–ఆర్డీనేషన్ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు రాజీద్వారా తమ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. కోర్టు పరిధిలోని అన్ని మండలాల్లో బాధితులకు జాతీయ మెగాలోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి లోక్‌అదాలత్‌కు పెద్ద సంఖ్యలో హాజరై సద్వినీయోగం చేసుకునేలా చూడాలని ఆమె పోలీసు అధికారులకు సూచించారు. ఈ కోర్డీనేషన్ సమావేశంలో ఆమనగల్లు ఏ.పిపి బి.కార్తీక్, ఆమనగల్లు సి.ఐ బి.ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ బి.వెంకటేష్, కడ్తాల్ సి.ఐ శివప్రసాద్, మాడ్గుల సి.ఐ ఐ.జగదీష్, తలకొండపల్లి ఎస్.ఐ శ్రీకాంత్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి కూలీల సమస్యలు తెలుసుకున్న ఎంపిడిఓ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం కూలీలతో ఎంపిడిఓ కుసుమమాధూరి సమావేశమయ్యారు. రోజ్‌గార్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఆమె ఉపాధిహామి కూలీలతో స మస్యలు, కూలీ డబ్బులు క్రమం తప్పకుండ ఖాతాలకు చేరుతున్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధిహామి పనిదినాల పెంపు, కూలీలకు పనుల కల్పనలో అలసత్వం వహించరాదని ఏపిఓ మాధవరెడ్డి, టిఎ, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపిడిఓ సూచించారు. ఈ సమావేశంలో టి.ఎ జయమ్మ, క్షేత్రసహాయకులు కృష్ణయ్య, పంచాయతి కార్యదర్శి లక్ష్మణ్ , ఉపాధిహామి కూలీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీని ఆమె సందర్శించి మొక్కలను పరిశీలించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి







తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(ఆగస్టు 31) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి పేర్కొన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, రొక్కం సత్తిరెడ్డి కార్డెన్ లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సన్నాహక సమావేశానికి డీసీపీ సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవడంలో అధికారులతో పాటు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరని , భక్తులకు ఎలాంటి అడ్డంకులు జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని పల్ శాఖల అధికారులను కోరారు. నిమజ్జనం జరిగే చెరువు సమీపంలో క్రేన్ లతో పాటు భక్తులకు అవసరమగు మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి, ఆదిబట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కందుకూరు ఆర్డీవోను సన్మానించిన జిల్లా కలెక్టర్ శశాంక



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 31) కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఆర్డీవో సూరజ్ కుమార్ ను శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు తహసిల్దార్ గోపాల్, ఎంపీడీవోలు సరిత, వెంకట్ రాములు ఆర్డీవో డిప్యూటీ తాసిల్దార్ రాజు, తాజుద్దీన్, రెవిన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్మాకుల్ కేజీబీవీ విధ్యార్థులను ఓదార్చిన మాజీ జడ్పీటీసీ తన్వీరాజు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31) : పాల్మాకుల్ కేజీబీవీ హాస్టల్ విధ్యార్థులను శంషాబాద్ మీజీ జడ్పీటీసీ కాంగ్రేస్ నాయకులు నీరటి తన్వీరాజు సంద్రర్శించి విధ్యార్థులను దార్చారు. ఎందుకు జరిగిందని విధ్యార్ధులను అడిగి తెలుకున్నారు. మీకు ఎలాంటి అసౌకర్యం కలిగినా ప్రభూత్వం దృష్టికి తీసుకెలుతామని విధ్యార్థులకు హామీ ఇచ్చారు. మాస్టల్ సిబ్బందిని ఎందుకు పిల్లలో దురుగా ప్రవర్చించారని నిదీశారు. విధ్యార్థులకు కష్టం కలిగిస్తే కటినంగా చర్యలుంటాయని తెలిపారు. భోనాన్ని పరిశీలించి పర్యవేక్షించారు. ఇప్పడి నుండి హాస్టల్లో ఎం ఇబ్బందిగావున్న మీకు నేను అండగావుంటానని విధ్యార్ధులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కే.చంద్రారెడ్డి, నీరటి రాజు, తదితర కాంగ్రేస్ నాయకులు పాల్గొని విధ్యార్థులకు ధైర్యం చెప్పారు.

## ఆగి ఉన్న ఆటోను ఢీ కొనడంతో యువకుడు మృతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 31): అజాగ్రత్తగా కారు నడిపి ఆగి ఉన్న ఆటోను ఢీకొనడంతో యువకుడు మరణించిన ఘటన కందుకూరు మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన కాటం మణకంఠ ( 21) శ్రీశైలం జాతీయ రహదారి కొత్తూరు గేట్ సమీపంలో రోడ్డు పక్కన ఆటోను ఆపుకుని నిల్చున్నాడని హైద్రాబాద్ నుండి కల్వకుర్తి వైపు వెళ్తున్న బ్రీజా కారు అతివేగం అజాగ్రతగా ఆటోకు డీకొనడంతో యువకుని తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు తెలిపారు.

## రక్తదానం చేసిన కార్మిక నేత



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31): కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పినపాక ప్రభాకర్ 38వ సారి రక్తదానం చేశారు. పాలమూరు జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామానికి చెందిన శివముదిరాజ్ అనే వ్యక్తి రాజాపూర్‌వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడని, పాలమూరులోని ఎస్‌వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతనికి రక్తం అవసరమవగా పినపాక ప్రభాకర్ రక్తదానం చేసినట్లు తెలిపారు. మానవతాదృక్పథంతో పినపాక ప్రభాకర్ రక్తదానం చేయడంపట్ల బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 31): కుర్మల్ గూడ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలో పేదలకు నిత్యవసర సరుకులను మేయర్ చేతుల మీదగా పంపిణీ. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కుర్మల్ గూడ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం కార్మిక కర్షక కాంగ్రెస్ వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాలనీలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పేదవారికి సరుకులు పంపిణీ చేసిన వికాస్ ఫౌండేషన్ వారిని మేయర్ పారిజాత అభినందించారు. రోజువారి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న ఈ ప్రాంతంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వారికి కొంత ఊరట నిచ్చే అంశమని అన్నారు. అందుకుగాను కుర్మల్ గూడ లోని ఈ కాలనీ ఎంచుకోవాలని సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా రానున్న రోజుల్లో పేదలు ఉండే స్థలాలను గుర్తించి అక్కడ కూడా వారికి వీలైనంత మేరకు సహాయం చేయడానికి కృషి చేస్తామని వికాస్ ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక కర్షక కాంగ్రెస్ చైర్మన్ కౌశల్ సమీర్, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, పింగళి సంపత్ రెడ్డి, మల్లేష్, మైన, ఆనంద రెడ్డి, కుల్లా జంపయ్య, కుమార్, సాదక్, హరి వికాస్ ఫౌండేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మన్యంకొండ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31):కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా మహబూబ్ నగర్ జిల్లాలో స్వయంబుగా వెలిసిన మన్యంకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ కే లక్ష్మి నారాయణ శనివారం దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి,స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మధుసూదన్ కుమార్,ఈవో శ్రీనివాసరాజు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.మహబూబ్ నగర్ లో స్వయాంబుగా వెలిసిన ప్రసిద్ధిగాంచిన మన్యంకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడం ఎంతో అదృష్టం అన్నారు.తిరుపతి దేవస్థానం వెళ్ళలేని భక్తులు మన్యంకొండలో ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శింకుంటే తిరుమల వేంకటేశుని దర్శనం చేసుకునట్టే అని అన్నారు.ఆయనతో పాటు స్వామివారిని దర్శించుకున్నవారు శ్రీకాంత్, వెంకటేశ్,మనోజ్,జగన్, సురేందర్ పాల్గొన్నారు.

## నార్సింగి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు చుట్టూ ప్రహారీగోడను నిర్మించాలి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31) : నార్సింగి గ్రామంలో మార్కెట్ కమిటీ ఆవరణలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు చుట్టూ ప్రహారీగోడను నిర్మించాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి జలమండలి మేనేజర్ యోగేష్‌ను కోరారు. ఈ మేరకు మేనేజర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. వాటర్ ట్యాంకు చుట్టూ ప్రహారీగోడను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కంపౌండ్ వాల్ నిర్మించడానికి వినతిపత్రాన్ని అందించామన్నారు. ఇంకా నిర్మాణం జరగలేదన్నారు. ప్రహారీగోడను ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా వాటర్ ట్యాంకు వద్ద ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. అంతేకాకుండా వాటర్ ట్యాంకు వద్ద వచ్చే అల్లరిమూకలను రానివ్వకుండా అడ్డుకోవచ్చని సూచించారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణం చే పట్టి పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# రిటైర్మెంటైన అధికారులూ పోలీస్ కుటుంబంలో భాగమే

● జిల్లా ఎస్పీ కే.నారాయణ



బదిలీ అయిన ఉద్యోగులను సన్మానించిన ఎస్పి నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః రిటర్మెంట్ అయిన పోలీస్ అధికారులు కూడా పోలీస్ కుటుంబంలో భాగమేనని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్‌కు సేవలు అందించి పదవి విరమణ పొందిన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) .యాదయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) ఎండి.యాకూబ్ అలీల పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువా, జ్ఞాపికలతో సత్కరించి భాజా భజయింత్రులతో ఘనంగా ఏర్పాటు చేశారు. పదవి విరమణ పొందుతున్న వై.యాదయ్య మరియు ఎండి యాకూబ్ అలీ లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్‌గా భర్తీ అయి యాకూబ్ అలీ ఏఎస్ఐగా, యాదయ్య ఎస్ఐ లుగా పదోన్నతి పొంది పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు పోలీస్ స్టేషన్స్ లలో పలు రకాలుగా విధులు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పక ఉంటుందని ఇద్దరు అధికారులు విధుల పట్ల అంకిత భావముతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయమన్నారు. సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ నందు విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అని, ఇకముందు అధికారులు తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషలతో గడపలన్నారు. పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను అందించడం జరుగుతుందన్నారు. పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ .రవీందర్ రెడ్డి, డిటిసి డిఎస్పి విజయ్ కుమార్, ఏఓ జ్యోతిర్మని, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ లు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

ప్రభుత్వ హాస్టల్‌లలో కనీస వసతులు కల్పించడంలో

# ప్రభుత్వం విఫలం

● బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. కృష్ణయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ, సంక్షేమ, గురుకుల, కస్తూర్బా, విద్యార్థుల పరిస్థితితులు దారుణంగా తయారయ్యాయని బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమోల్ల. కృష్ణయ్య అన్నారు. కనీస వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఎనిమిది నెలల్లో నే హాస్టలల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, బాలికలపై అత్యాచారాలు జరగడం, విద్యార్థులను ఎలుకలు కొరకడం, పాములు కరవడం, హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో, కూరలల్లో ,పురుగులు రావడం, ఫుడ్ పైజన్ కావడం, కల్లపస్కలు కావడం ,డయేరియా, వాంతులు, విరోచనాలు, కావడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎస్సీ ఎస్టీ, బిసి ,మైనార్టీ, విద్యార్థుల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్, నాయకత్వంలో అన్ని వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వర్గాల విద్యార్థులకు, ఒక్కొక్కరికి, లక్ష నాలుగు వేల రూపాయల చొప్పున కేటాయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని హాస్టల్లలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## పదవి విరమణ పొందిన జ్ఞానేశ్వర్‌ను సన్మానించిన చాంద్ పాషా



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఆగస్టు 31)ః వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిపిఆర్ఓ లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న జ్ఞానేశ్వర్ పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్ ఆర్గనైజేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్ పాషా, హెడ్ కానిస్టేబుల్ మోతిలాల్ కలిసి వారిని ఘనంగా సన్మానించారు. జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని హోంగార్డ్ మహమ్మద్ చాంద్ పాషా కోరుకున్నారు.

# ప్రజాస్వామ్యం పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు

● విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

● బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్



పల్లవి స్కూల్‌లో మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ స్రవంతి.

మేడిపల్లి,మేజర్‌న్యూస్ (ఆగస్ట్ 31)ః విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు పల్లవి మోడల్ స్కూల్ లో నిర్వహించిన మాక్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ తనూజా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా పార్లమెంటరీ విధానాలను అనుకరించి, విద్యార్థులు ప్రజాస్వామ్య ప్రక్రియలో మునిగిపోయేలా చేశరని,విద్యార్థుల చర్చలలో విక్షిత్ భారత్ బిల్లుతో పాటు 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుందని, దాని ఆర్థిక, విద్య, ఆరోగ్య సంరక్షణ లక్ష్యాలపై చర్చలు, బహిరంగ ఉరి వంటి అంశాలతో, క్లిష్టమైన బిల్లు, తప్పనిసరి నేషనల్ సర్వీస్ చట్టం, 2024, పౌరులకు నిర్బంధ సేవను ప్రతిపాదించి, వ్యక్తిగత స్వేచ్ఛ దాని ప్రభావంపై చర్చలు సాగించారు.మాక్ సెషన్‌లు నిజమైన పార్లమెంటరీ విధి విధానాలను అద్దం పట్టాయి, ఫైనాన్స్, టాక్సేషన్ మరియు జాతీయ విద్యా విధానంపై చర్చలు జరిగాయి. ఎలక్టోరల్ బాండ్‌లు, అవినీతి వంటి సమకాలీన సమస్యలను ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి పాత్ర, ప్రతిపక్ష నాయకుల వంటి కీలక పాత్రలను విద్యార్థులు పోషించారు.జాతీయ సమస్యలపై,విమర్శలు ప్రతిస్పందనలను ప్రతిబింబిస్తూ మీడియా అనుకరణ, ప్రజల అభిప్రాయ దృక్పథాలు ఏకీకృతం చేయబడ్డాయి. చురుకైన పౌరసత్వం యొక్క ప్రాముఖ్యతను చెబుతూ మాక్ యూత్ పార్లమెంట్ శాసన ప్రక్రియలు బహిరంగ ఉపన్యాసాల గురించి విద్యార్థుల ప్రదర్శన అబ్బుర పరిచ్చిందని పేర్కొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడిని అరికట్టాండి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవ రెడ్డి ● బీజేపీ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేత



డిఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఆగస్టు31)ఃజిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగుల నుంచి చేస్తున్న దోపిడిని అరికట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవ రెడ్డి తెలిపారు.శనివారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడిని అరికట్టాలని కోరుతూ డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....వికారాబాద్ జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రులు అక్రమంగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తూ మామూలుగా కాళ్ల నొప్పులని సర్ది జరం వచ్చిందని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తే అక్కడ డెంగి వచ్చింది మీకు అని మలేరియా వచ్చిందని చికెన్ గునియా వచ్చిందని డబ్బులు విపరీతంగా వసూలు చేస్తూ మోసం చేస్తున్నారన్నారు.ఇక ప్రభుత్వ హాస్పిటల్స్ కు వస్తే డాక్టర్స్ తొమ్మిది నుండి నాలుగు గంటల వరకు హాస్పటల్లో ఉండాలి కానీ ఏదో నామమాత్రంగా రెండు గంటలు హాస్పిటల్లో ఉండి తర్వాత ప్రైవేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్నారని, వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి,రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కేపి రాజు,జిల్లా కార్యదర్శి బుస్స శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు నరోత్తం రెడ్డి,అమర్నాథ్,డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జుంటుపల్లి రామస్వామి క్షేత్రంలో

# వెళ్లివిరిసిన ఆధ్యాత్మికత

● వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోటెత్తిన భక్తులు



యాలాల మేజర్ న్యూస్ (అగస్టు 31)ః మండలం పరిధిలోని శనివారం జుంటుపల్లి చివరలో దట్టమైన అడవి ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీ సీతారావచంద్రస్వామి, దేవస్థానంలో చివరి శ్రావణ శనివారం పోటెత్తిన భక్తులు జుంటుపల్లి గ్రామనికి చెందిన చాకలి శేఖర్ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించా రు. ఈ సందర్బంగా మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలో చివరి శనివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్చారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ హన్మంత్ రావు అన్నదానం నిర్వహించిన చాకలి శేఖర్ ను ఘనంగా సన్మానించారు,అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు, శివాలయం పూజారి జంగం రాజుస్వామి జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



### బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొనాలని

# ముఖ్యమంత్రికి ఆహ్వానం


బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో పాల్గొనగలరని ముఖ్యమంత్రికి ఆహ్వానం.

**బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి**

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 31): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించినటువంటి సన్నాహక సమావేశంలో పాల్గొనాలని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా బాలాపూర్ గ్రామంలోకి వచ్చే విధంగా రహదారుల మరమ్మత్తులు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య పనుల గురించి కూడా ముఖ్యమంత్రికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బాలాపూర్ గణనాథుని దర్శించుకోవాలని బాలాపూర్ గణేశ ఉత్సవ సమితి ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సాహ సమితి కళ్లెం నిరంజన్ రెడ్డితోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

### ఎడతెరపి లేకుండా కురుస్తున్న

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఏమైన సమస్యలుంటే 8416242136 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి


జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు31)ఃజిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో తహ సీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని,రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినందున ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పాతబడిన మిద్దెలు ఉండి శిథిలావస్థకు చేరుకొని ఉంటే అలాంటి వాటిని గుర్తించి వెంటనే అందులో నుంచి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మురుగు కాలువలు అన్ని శుభ్రం చేయించాలని ఎక్కడ కాలువలు నిండిపోయి ఓవర్ఫ్లో కాకుండా చూసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి పంపించెందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్దంగా ఉండాలని తెలిపారు. విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, పాతబడి కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఉంటే వెంటనే మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎక్కడైనా ఏవైనా సమస్య ఉత్పన్నం అయితే వెంటనే సంబంధిత అధికారికి సమాచారం ఇవ్వాలని లేదా కలెక్టరెట్ కార్యాలయం 8416242136 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

### ఇంటింటికి పల్లె దవాఖాన

# వైద్య సేవలపై అవగాహన కల్పించాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః పల్లె దవఖానలలో ఔట్ పేషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పల్లె దవఖాన అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ని జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. శనివారం శామిర్ పేట్ మండలంలోని ఆలియాబాదులోని పల్లె దవఖానాను కలెక్టర్ తనిఖీ చేసారు. పల్లెదవఖానాను పరిశీలించి రోజుకు ఎంత మంది ఔట్ పేషంట్లు వస్తారని కలెక్టర్ వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పల్లె దరఖాన అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పల్లె దవఖానాలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్లె దవఖానలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రిజిష్టర్లలో నమోదు సరైన విధంగా లేవని, ఎప్పటి రికార్డులను అప్పుడే నమోదు చేయాలని రిజిష్టర్లలో ఖాళీలు ఉండకూడదని సూచించారు. ఈడిడి క్యాలెండరును , వంద కాలమ్ రిజిష్టరును తప్పనిసరిగా నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ప్రసవాల సంఖ్యను, వ్యాక్సినేషన్ ను పెంచాలన్నారు. లేబర్ రూమ్‌ను పరిశీలించి ప్రసవాలకు అవసరమైన నవీకరణయంత్రాలను తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. మందుల గదిని పరిశీలించి మందుల నమోదు రిజిష్టర్లను, పేషంట్లకు మందులు అందించిన రిజిష్టర్లను తనిఖీ చేసి గత నాలుగు నెలలుగా పేషంట్లకు మందులు ఇచ్చిన రికార్డుల నమోదు సరిగా లేదని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేసారు. రిజిష్టర్ల నిర్వహాణకు తగిన చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టరు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ శామిర్ పేట్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి, అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు అందించే సేవలను మెరుగు పరిచి మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఉన్న డెంటల్, ల్యాబ్ విభాగాలు పరిశీలించి వాటి పనితీరును డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిని తనిఖీ చేస్తూ ల్యాబ్ రిజిష్టర్లను,రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎన్నిర్యాపిడ్ కిట్లను ఉపయోగిస్తారని అడిగి, వారానికి కనీసం 1500 వందల కిట్లను ఉపయోగించాలని సూచించారు. లేబర్ రూం పరిశీలించి హైడ్రాలిక్ డెలివరీ టేబుల్ ను తెప్పించుకోవాలని, అందుకు అవసరమైన నిధుల కోసం ప్రణాళిక తయారు చేసి నివేదిక పంపాలని కలెక్టరు తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన మరమ్మత్తులను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘు నాథస్వామి, శామిర్ పేట్ ఎంపిడిఓ మమతా బాయి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి అండగా ఉంటాం

### – కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్


మున్సిపల్ సిబ్బందికి నిత్యావసర సరుకులు అందిస్తున్న కార్పొరేటర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని ఒకటవ వార్డులో పని చేసే కార్మికులకు అండగా ఉంటామని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు బైరాగిగూడ గంధంగూడ మున్సిపల్ సిబ్బందికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు పరిధిలో పని చేసే కార్మికులకు తాము అండగా ఉంటామన్నారు. మున్సిపల్ సిబ్బంది ఎండ, వాన, చలిని తట్టుకొని పని చేస్తారని గుర్తు చేశారు. అలాంటి సిబ్బందికి మనం అండగా ఉండాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అశ్రద్ధ వహించడం వల్ల ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు జందార్ రామాంజనేయులు, సిబ్బంది బలరాం, లక్ష్మయ్య, పుష్పమ్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతులందరికి రుణమాఫీ వర్తింపజేస్తుంది

- రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులలో తప్పిదాలతో రుణమాఫీ వర్తించని రైతులంతా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- మండల వ్యాప్తంగా రెవెన్యూ గ్రామాలలో సెప్టెంబర్ 5వరకు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది :
- రుణమాఫీ వర్తించని రైతులంతా తమ కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేయించి రుణమాఫీ పొందాలి :

మాడ్గుల మండల తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు అర్హులైన రైతులందరికి 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేస్తుందని మాడ్గుల మండల తాజా మాజీ కోఆప్షన్‌సభ్యులు తుమ్మ జోజిరెడ్డి అన్నారు. రేషన్‌కార్డులు లేక, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డుల్లో పేర్లు, కుటుంబ వివరాల తప్పిదాలతో రుణమాఫీ వర్తించని రైతుల కుటుం వివరాలు సేకరించి రుణమాఫీ వర్తింపజేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 28 నుండి సెప్టెంబర్ 5వరకు మాడ్గుల మండలంలో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 1గంట వరకు ఆర్కపల్లి గ్రామపంచాయతి ఎదుట, అదే విధంగా మధ్యాహ్నాం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు బ్రాహ్మణపల్లి రైతువేదిక వద్ద స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఇఓ జ్యోత్స్న ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి రైతువేదిక వద్ద నిర్వహించినీ కార్యక్రమానికి మండల తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి, మాజీ ఎంపిపి దుగ్గింపూడి మర్రెడ్డి, స్థానిక నాయకులు, రైతులు హాజరయ్యారు. ఈసందర్భంగా రుణమాఫీ వర్తించని రైతు కుటుంబాల నుండి ఏఇఓ జ్యోత్స్న వివరాలు సేకరించి ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో ఫోటోలు పొందుపర్చారు. ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రుణమాఫీ వర్తించని రైతులంతా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డైవ్‌ను సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరువ ధత్తంరెడ్డి, మహిళా రైతు సంధ్య తదితరులు ఉన్నారు.

# సి.ఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిది

## కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యు.రవిందర్.



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుఅందిస్తున్న దృశ్యం

మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు31)సిఎం రిలీఫ్ ఫండ్ పేదప్రజలకు వరంలాంటిదనీ పేదప్రజలుఎవ్వరైనా అనార్గ్యోలకు గురైతే ఏలాంటి సహాయం అయినా అందిస్తామనీకాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యు.రవిందర్ అన్నారు.మర్పల్లి మండలంఓని జాజిగుబ్బాడి తాండాకు చెందిననరంతోడు శ్రీనీవాస్ తనయుడు అనారోగ్యానికి గురికావడంతోచికిత్సకోసం నీమ్స్ ఆసుపత్రీకి తరలించగాడాక్టర్లు 1.50లక్షల రూపాయలు ఖర్చు అవుతుందనీ తెలుపడంతో దిక్కుతోచనీ పేద శ్రీనీవాస్‌తమను సందర్భింగా వికారాబాద్ శాసన సభ్యులు సభాపతి జి.ప్రసాద్ కుమార్‌ను సందర్శించి వివరాలు తెలుపడంతో వెంటనే 85 వేల రూపాయల యల్ఓసి ఇచ్చినట్లు వారుతెలిపారు.సి.ఎం రేవంత్‌రెడ్డికి.సభాపతి ప్రసాద్ కుమార్ రణపడి ఉంటామనీవారు తెలిపారుప్రభూత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కోసమే రణపడి ఉంటుందనీ వారు అన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షడు టి.సురేశ్,మండ లపార్టీ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, సినియర్ నాయకుల రాములు యాదవ్‌తదితరుల పాల్గోన్నారు.

# పోచారం ఇన్‌చార్జ్ కమిషనర్‌గా సాబేర్ ఆలీ బాధ్యతలు



ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు చేపడుతున్న సాబేర్ ఆలీ.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 31) : పోచారం మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వహించిన పి.వేమన రెడ్డి పదవి విరమణ పొందడంతో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ సాబేర్ ఆలీ శనివారం సాయంత్రం ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం కమిషనర్ ఛాంబర్‌లో ఈ మేరకు బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాంబండ జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేని ఆహ్వానిస్తున్న ఆలయ సిబ్బంది.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ఃకుల్కచర్ల మండల పరిధిలోని బండవేల్కిచర్ల గ్రామంలో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి సోమవారం జరిగే చిన్న జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేయాల్సిందిగా పరిగి శాసనసభ సభ్యులు రామ్మోహన్ రెడ్డికి దేవాలయ కార్యనిర్వహక అధికారి సుధాకర్, ఆలయ అర్చకులు పాండు శర్మ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

- మృతి చెందిన ఎద్దు విలువ రూ.70వేలు
- ప్రభుత్వం తనను ఆదుకోవాలంటున్న బాధితుడు



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ః విద్యుత్ షాక్ తో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన యాలాల మండలం అగ్గనూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం అగ్గనూర్ గ్రామానికి చెందిన అక్కంపల్లి నర్సిములు చెందిన ఎద్దు రాత్రి ఉపరి లింగమ్మ వ్యవసాయ పొలాల మధ్య వ్యవసాయ క్షేత్రంలో పొలల గట్టున మేస్తూవుంది. రాత్రి కురిసిన భారీ వర్షంలో పొలం దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తీగలు తగిలి ఎద్దు షాక్‌తో మృతి తనకు వ్యవసాయ పనులకు ఉపయోగ పడుతుందని, వ్యవసాయం ఎలా చేసుకోలో అని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు.సుమారు ఎద్దు విలువ రూ.70వేల వరకు ఉంటుందని,ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# బషీరాబాద్ నూతన ఎస్ఐగా గఫార్ బాధ్యతల స్వీకరణ



బషీరాబాద్,మేజర్ న్యూస్(ఆగస్టు 31)ఃబషీరాబాద్ ఎస్ఐగా గఫార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ గఫార్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# పొలానికి వెళ్లిన వృద్ధుడు అదృశ్యం



గోబ్రియ నాయక్ (ఫైల్ ఫోటో).

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 31)ఃపొలానికి వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఏఎస్ఐ స్వతశీలా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బండమీది తండా అనుబంధ గ్రామమైన తుపాకుల తండాకు చెందిన వడిత్య గోబ్రియా నాయక్ (71) ఈనెల 29న రాత్రి 8 గంటల ప్రాంతంలో పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి ఉదయం వరకు కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించకపోవడంతో కోడలు వడిత్య మారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సత్యశిలారెడ్డి తెలిపారు.

# ధ్వంసమైన నాడెం చెరువు తూమును పరిశీలించిన తోటకూర వజ్రేష్ యాదవ్



ధ్వంసమైన తూమును పరిశీలిస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 31): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల నాడెం చెరువు తూమును శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ధ్వంసమైన తూమును పరిశీలించి మాట్లాడుతూ కావాలనే చెరువు తూమును ధ్వంసం చేసి నీటిని కిందికి విడిచిపెట్టడం వల్ల బఫర్ జోన్ విస్తీర్ణం తగ్గి తమ నిర్మాణాలకు ఇబ్బంది కలగదనే ఉద్దేశ్యంతో అనురాగ్ విద్యాసంస్థల యాజమాన్యం తమ కావాలనే తూమును ధ్వంసం చేశారని ఆరోపించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులో నీరు పెరిగి తమ కట్టడాల వరకు వచ్చినందునే రాత్రికి రాత్రే తూమును ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మీ తో పేదింటి ఆడబిడ్డలకు భరోసా

## ఎంపి ఈటెల రాజేందర్



లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 31) : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక భరోసా ఇస్తున్నాయని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యలయంలో పోచారం మున్సిపాలిటీకి చెందిన 8 మందికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి శనివారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఆడపిల్లల పెండ్లీలు చేసిన ప్రతి తల్లిదండ్రులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లీలకు షాదీముబారక్, కల్యాణ లక్ష్మీ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు పౌరహక్కులను ఉపయేగించుకోవాలి

## మర్పల్లి యస్.ఐ సురేశ్.



మర్పల్లిమేజర్‌న్యూస్ (ఆగష్టు31)ప్రతి పౌరుడు తము పౌర హక్కులను సద్వినియేగం చేసుకోవాలని హకుకలతో పిటు భాద్యతలను కూడా పాటించాలనీ మర్పల్లియస్.ఐసురేశ్ పేర్కోన్నాడు.మర్పల్లి మండలంలోని కల్కోడా గ్రామంలో శనివారము పౌరహక్కులపై గ్రామస్తులకుఅవగహాన కల్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను ఉపయేగించుకోవాలని ప్రతమంగా ఓటు హక్కు అతి ముఖ్యమైనదనీ నోటుకో క్వాటర్‌కో అమ్ముకోకుండా ప్రతి వ్యక్తి నీతి నిజాయతీగా ఉపయేగించుకోవాలనీ ఆయన తెలిపారు, హక్కులలో స్వేచ్చా,పత్రిక స్వేచ్చా,భావస్వాతంత్ర్యంస్వేచ్చాతో పటుమతస్వేచ్చాలను ఉపయేగించుకుంటూఇతర మతాలను కించ పరచవద్దనీ ఆయనతెలిపారు హక్కులతో పాటు భాద్యతను కూడా వయించాలనీ అన్నారు. ప్రతి పౌరునికిసివిల్ భాద్యతులుంటాయనీ ఆయన అన్నారు. వార్డెన్ తుల్జారాం మాట్లాడుతూ చదువుకునే పిల్లను పనిలో పెట్టకూడదనీ, బాల్య వివహాలను చెయ్యకుండా తమబాలికలను ఉన్నత చదువులు చదివించాలనీ ప్రభూత్వం అనేకరకాలుగా సహాయం చెస్తుందనీ ప్రజలు సద్వినియేగం చేసుకోవాలనీ వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రేవేన్యే సిబ్బంది డిటి.ఆర్ఐమాధవరెడ్డిలు పాల్గోన్నారు.



పదవి విరమణ పొందిన సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న చంద్రారెడ్డి.

నాగారం మున్సిపల్‌కు చెందిన మామిళ్ళ సత్యనారాయణ యాదవ్ 35 సంవత్సరాలు తన ఉద్యోగరీత్యా వివిధ డిపోల్లో ఆర్టీసీకి సేవలు అందించి హకీంపేట్ డిపోలో ఏడీసీగా ప్రమోషన్ పొంది అదే డిపోలో శనివారం పదవి విరమణ పొందారు. ఈమేరకు ఆయనను నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అభినందిస్తూ 35యేండ్లుగా ఉన్నతమైన సేవలను ఆర్టీసీకి అందించిన సత్యనారాయణ ఇకమీదట దేశానికి ధర్మానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిలా సాగర్ నాగేందర్, మాజీ వార్డ్ మెంబర్ రాములు , అన్నం రాజు అశోక్, రవీందర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు... కీసర,మేజర్‌న్యూస్ః

సూర్య



# కమిషనర్ సార్ గుంతలను పూడ్పించండి

● నిఘా లోపం ప్రయాణీకులకు శాపం ● వాహన చోధకుల అవస్థలు వర్ణనాతీతం ● గుంతల మయంగా ఉన్న రోడ్డుకు మరమ్మత్తులకు నోచుకోని వైనం



కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సమీపంలో ఉన్న గుంతల రోడ్డు
గుంతల మయంగా ఉన్న రోడ్డు




మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31) :గుంతలమయంగా మారిన మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డిని పలువురు పట్టణ, స్థానిక ప్రజలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి వైద్య చికిత్స కోసం వచ్చే ప్రజలు కోరుతున్నారు. మేడ్చల్ రైల్వే స్టేషన్ కి సమీపంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చికిత్స కోసం మేడ్చల్ పట్టణంతో పాటు స్థానిక ప్రజలే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల నుంచి చికిత్స కోసం వచ్చే వారు గుంతలమయంగా ఉన్న రోడ్డుతో నరకయాతన పడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల నుంచి ద్విచక్ర వాహనదారులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు దారిలో ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంట్రాక్టర్ల కక్కుర్తి, పాలకుల, అధికారుల లాలూచీ వల్ల రోడ్లు నిర్మించిన కొద్ది కాలానికే ధ్వంసమయ్యాయని పలువురు స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ బట్టు నాగిరెడ్డి స్పందించి వెంటనే వివేకానంద విగ్రహం నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు గుంతల మయంగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలు పొంగుతున్న వాగులు, వంకల దగ్గరకు వెళ్లోద్దు

● నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్



నవాబ్ పేట్, మేజర్ న్యూస్(ఆగస్టు 31):మండల ప్రజలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగుతున్న వాగులు,వంకల దగ్గరకు వెళ్లోద్దని ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ సూచించారు. వాతావరణ శాఖ వికారాబాద్ జిల్లాను ఆరెంజ్ జోన్ గా పరిగణించినందున నవాబుపేట్ మండల ప్రజలు ఎటువంటి వాగులు వంకలు దాటకూడదని మరి ముఖ్యంగా నది పరి వాహక ప్రాంతాలు చించల్‌పేట్, గంగ్యాడ, ముబారక్‌పూర్ గ్రామాల ప్రజలు మరియు ముఖ్యంగా మూసి నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు నదిని దాటకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# శ్రీఆంజనేయస్వామి పూజలో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

● ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 31): మండలంలోని బాగాయిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమాల్ యాలాల సోసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తంరావు, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ నర్సిరెడ్డి, యాలాల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప హన్మంత్ ముదిరాజ్ మహిపాల్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం చివరి శనివారం



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): శనిత్రయోదశి శుభ సందర్భంగా శనివారం నాడు ముజాహిద్ పూర్ గేట్ దగ్గర నవగ్రహ పూజ,ఆంజనేయ స్వామికి అభిషేకం, సింధూర పూజ కార్యక్రమం దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేష్, రవికుమార్, శంకర్, లక్ష్మణ్, శ్రీను, ధర్మ, హరి, బాల్య, ప్రకాష్, లక్కీ, అవంతిక, నాని పూజారి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (ఆగస్టు, 31): రోడ్డు ప్రమాదాలు, అత్య వసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరమ వుతున్న నేపథ్యం లో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకట్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ లోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో సంజీవిని బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల తిరిగి కొత్త రక్తం ఉత్పత్తి జరిగి, మనిషి ఆరోగ్యంగా, చురుగ్గా ఉంటారని ఆయన పేర్కొన్నారు. దాతలు చేసిన రక్తదానంతో అత్యావసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారి ప్రాణాలను కాపాడినవారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి.రాజు, పునీత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 31): ఘట్‌కేసర్‌లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్‌యాదవ్ పంపిణీ చేశారు. 49 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ చైర్మన్‌లు పావని జంగయ్య యాదవ్, కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్‌లు, అధికారులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వికారాబదా సీఐ నాగరాజు



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31): భారీ వర్షాలు కురుస్తున్నందున వికారాబదా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ సీఐ నాగరాజు పేర్కొన్నారు. గత రెండు రోజుల నుండి భారీ వర్షాలకు కురుస్తున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరమైతే తప్పా బయటకు రాకూడదని అన్నారు. ప్రతి వాగు దగ్గర బారీ కేడ్లు వేయడం జరిగిందని అన్నారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయకూడదని అన్నారు.

● సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి
● కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన సూర్య దినపత్రికకు ధన్యవాదాలు తెలిపిన స్థానికులు

సూర్య ఎఫెక్ట్



మేడ్చల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 31) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో ఉన్న సత్య సాయి పెట్రోల్ బంకు పక్కన బజాజ్ ఎలక్ట్రానిక్స్ ముందు ఏరులై పారుతున్న డ్రైనేజీ నీరు సమస్యను పరిష్కరించాలని "ఇలా ఉంటే రోగాలు రావా" అనే శీర్షికతో గురువారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనం పాఠకులకు విధితమే. ఈ కథనాన్ని పరిశీలించిన మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో సిబ్బందిని పంపించి జేసీబీతో పనులు చేయించి సమస్యను పరిష్కరించారు. దీంతో సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన సూర్య దినపత్రికకు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 31): దోమ మండల పరిధిని బాసుపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం 6:00 గంటలకు పద్మరం భాస్కర్ మరణించిన విషయం తెలుసుకున్న పరిగి శాసన సభ్యులు డాటి రామ్మోహన్ రెడ్డి తను అందుబాటులో లేకున్నా వారి ఆదేశాను సారం తన అనుచరులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ తలారి అనంతయ్య, మాజీ సర్పంచ్పద్మ శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే. రామకృష్ణ, టీ.మొగులయ్య, ఎం. కృష్ణయ్య, అంజలయ్య, జంగయ్య, యాదగిరి, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 31): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీలో హనుమాన్ టెంపుల్ దగ్గర హై మాస్ట్ లైట్లు వెలగక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు కాలనీవాసులు వాపోయారు. ఈ విషయంపై ఈ నెల 20న మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. లైట్‌లు వెలగక పోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేయించాలని కోరారు.